# తులసి (కృష్ణ తులసి, లక్ష్మి తులసి)

దీని ఆకులు, తైలాన్ని ఔషధాలలో మరియు డెంటల్ క్రీములు, టూత్ పేస్టులు, తీపి పదార్థాలు పన్నీరు మొదలగు వాటి తయారీకి ఉపయోగిస్తారు. జలుబు, దగ్గు తగ్గిస్తుంది.

**నేలలు :** నీరు నిలువ ఉండే భూములు తప్ప అన్ని నేలల్లో సాగుచేయవచ్చు (ఉదజని సూచిక 5-8.5).

**వాతావరణం :** మంచు వాతావరణం తప్ప అన్ని వాతావరణాల్లో సాగుచేయవచ్చు.

**ప్రవర్ధనం :** ఎకరానికి షుమారు 200 గ్రా. విత్తనం సరిపోతుంది. విత్తనానికి పదిరెట్లు ఇసుక కలిపి మే-జూన్‌లో నారు పోసుకుని 40-45 రోజుల తరువాత పొలంలో నాటుకోవాలి.

**నాటటం :** 45×20 సెం.మీ. దూరం పాటించి నాటుకోవాలి.

**నీటి యాజమాన్యం :** నాటిన తొలిదశలో 3-4 రోజులకొకసారి నీరివ్వాలి. తదుపరి 15 రోజులకొకసారి ఇస్తే సరిపోతుంది. వర్షాధారంగా కూడా సాగుచేయవచ్చు.

**ఎరువులు :** ఆఖరి దుక్కిలో 6-8 టన్నుల పశువుల ఎరువు వేసుకోవాలి. నత్రజని 50 కిలోలు రెండు దఫాలుగా, ఆఖరి దుక్కిలో మరియు నాటిన 45 రోజులకు వేసుకోవాలి (సగం నత్రజని యూరియా రూపంలో మరియు మిగతాది పశువుల ఎరువు లేదా వర్మికంపోస్ట్‌గా వేసుకోవాలి).

**సస్యరక్షణ** : నారుకుళ్ళు నివారణకు క్యాప్టాన్‌తో విత్తన శుద్ధి చేయాలి (5 గ్రా./కిలో విత్తనం). రసం పీల్చు పురుగులు సోకినపుడు నారుమడిలో ఆకులు ముడుచుకుని పోతాయి. దీని నివారణకు ఒక లీటరు నీటికి 4 మి.లీ. వేపనూనె కలిపి రెండుసార్లు పిచికారి చేయాలి.

**పంటకోత** : నాటిన 80-90 రోజులకు పూత మీద ఉన్నప్పుడు, నేల నుండి 10-15 సెం.మీ. ఎత్తులో కోత కోసి బట్టీలో తైలాన్ని తీయాలి. తదుపరి 45-60 రోజుల వ్యవధిలో 4-5 కోతలు తీసుకొనవచ్చును.

**దిగుబడి :** ఎకరానికి 2-3 టన్నుల ఆకు, తద్వారా 15-20 కిలోల నూనె లభిస్తుంది. మొత్తం ఖర్చు షుమారు రూ. 2,500/- నికరాదాయం షుమారు రూ. 6,000-8,000 వరకు లభిస్తుంది.